విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 22, జనవరి 2023

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

విశాలాంధ్ర - అగళి : మడకశిర నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి దేవ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లినట్లు కిషన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తెలిపారు. పుట్టపర్తి లోని సాయి హారంలో జిల్లా వివిధ సంక్షేమ పథకాల కన్వీనర్ల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కేంద్ర ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలు కేటాయిస్తున్న నిధుల గురించి విస్తీకరించి తెలిపినట్లు అయన వివరించారు. జిల్లాకు ప్రవాస్ యోజన కన్వీనర్ గా నియమించిన మొదటిసారి వచ్చిన కేంద్రమంత్రికి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ శాలవాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారథి, మినిస్టర్ ఆఫ్ రైల్వేస్ పి.ఎస్.సి. మెంబర్ తలుపుల గంగాధర్, కిసాన్ మోర్చ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డరంగేగౌడ్, మండల అధ్యక్షులు మేళవాయి నాగరాజు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ. 40 లక్షలు పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే రహదారుల నిర్మాణంలో భాగంగా ముదిగుబ్బ మండలపరిధిలో వ్యవసాయ భూములను కోల్పోతున్న బాధిత కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని, ముఖ్యంగా గ్రామాలలో వ్యవసాయభూమిని కోల్పోయే రైతులకు 2013 భూసేకరన చట్టం ప్రకారంగా ఎకరాకు 40 లక్షల,రూపాయలు, నష్టపరిహారం చెల్లించి భూమిని నష్టపోయిన, రైతుకుటుంబాలకు ప్రతికుటుంబానికి 5ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చి ఆ భాదిత కుటుంబాలకు న్యాయం చేయాలనీ కోరుతూ ముదిగుబ్బ మండలకేంద్రంలో శనివారం తాహసిల్దార్ నాగేంద్ర కి వినతిపత్రం అందజేసిన అనంతరం జిల్లాప్రధాన కార్యదర్శి జెవి రమణ, ఏఐవైఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి బిల్లు కుల్లాయప్ప మాట్లాడుతూ రెండురోజుల క్రితం,మండలపరిధిలోని,కొండగట్టుపల్లి గ్రామ రైతు, తమపొలం,జాతీయరహదారిలో భాగంగా ఆ పొలం ఆ రోడ్డు వెళ్తున్నకారణం చేత తమభూమిని కోల్పోతున్నాం మాకు మీరు ఇచ్చే నష్ట పరిహారం సరిపోదు అందుచేత ప్రసుత మార్కెట్ విలువ ఆధారంగా మాకు నష్టపరిహారం చెల్లించాలని ఆర్డీవో,యెదుట,ఆత్మహత్యాయత్న ప్రయత్నం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ రైతుసంఘం నాయకులు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. అదే విధంగా రైతులకు న్యాయం చేయకపోతే రైతులను కలుపుకొని దశలవారీ పోరాటం కొనసాగించి వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ముదిగుబ్బ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, టౌన్ కార్యదర్శి తిప్పయ్య, మాజీ మండలకార్యదర్శి గుంజేపల్లి కిష్టయ్య, నాయకులు మునాఫ్, రామకృష్ణ, రామచంద్ర,అదెప్ప,వెంగముని తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ అనంతపూర్ సహకారంతో శనివారం పెనుగొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండె జబ్బులు సంబంధించి 290 మంది శిబిరానికి వచ్చి చికిత్సలు పొందారు. వీరిలో 36 మంది మెరుగైన చికిత్స నిమిత్తం రిఫేర్ చేశారు. ఈ శిబిరంలో గుండె జబ్బుల వైద్య నిపుణులు నాగరాజు రామ్ కుమార్ నాయక్, క్యాంప్ కోఆర్డినేటర్ నర్మదా, భావన, శిరీష, మంజుల, లోకేష్, మధు, సిద్దయ్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్య నిపుణులు జగదీష్ బాబు, ఈ ప్రోగ్రాం సహాయ సహకారాలు ఫార్మసిస్ట్ చరణ్ తేజ, ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ రూప అందించారు. ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, తాహసిల్దార్ అనంత చారి, ఈ వైఎస్ఆర్ పార్టీ కాంగ్రెస్ నాయకులు పాలుపంచుకున్నారు.

టీడీపీ నాయకుల హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర - అగళి : నూతిమడుగుకు వెళ్లకుండా ముందస్తుగా శనివారం తెల్లవారుజామునే మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జడ్పీటీసీ ఉమేష్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐలు శ్రీరాములు, బషీర్లు, జడ్పిటిసి ఉమేష్, మండల ప్రధాన కార్యదర్శి జయన్నను ఇంటి వద్దకు వెళ్లి నోటీసులు జారీ చేసి హౌస్ అరెస్ట్ చేశారు. మండలం నుంచి దాటి ఎక్కడికి వెళ్లకుండా పోలీసులు నిఘా ఉంచారు.

ఉత్తీర్ణత పేంచేలా అధ్యాపకులు కృషి చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఈ ఏడాది ఇంటర్లో మంచి ఉత్తీర్ణత శాతం వచ్చేలా అధ్యాపకులు మంచి కృషి చేయాలని, విద్యార్థినీలు కూడా సమయం వృధా చేయకుండా చదువు మీద ధ్యాస తప్పనిసరిగా పెట్టాలని ఆర్ఐఓ సురేష్ బాబు తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో వారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో ఉన్న ల్యాబ్ ను పరిశీలించారు. ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత్ రెడ్డి తోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా విద్యాదానం మిన్న

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అన్ని దానముల కన్నా విద్యాదానం ఎంతో గొప్పదని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో శనివారం పాఠకులకు పలు విషయాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి గ్రంథాలయాలు బాల్యం వయసు నుండి నేటి యువత కొరకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షలకు కావలసిన స్టడీ మెటీరియల్స్ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సిబ్బంది రమణ నాయక్, శివమ్మ, గంగాధర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డీఈవో మీనాక్షమ్మ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో గ్రహణ మొర్రి గ్రహణ శూల అసెస్మెంట్ క్యాంపు డాక్టర్లు శనివారం నిర్వహించారు. ఈ వైద్య చికిత్సలకు జిల్లా వ్యాప్తంగా 15 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించగా 6 మందిని చికిత్సకు ఎంపిక చేశారు. వీరికి హైదరాబాదులోనే బసవ తారక రామ హాస్పిటల్ లో ఉచితంగా ఈ ఆపరేషన్ లో చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్లు ముకుందా రెడ్డి, శ్రీ జోషిఆనంద్ బాబు, హెచ్ఎం చెన్న కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, 11 మంది సిబ్బంది పాల్గొన్నారు.

శాశ్వత భూ హక్కు కోసమే రీ సర్వే

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ, సోమగట్ట పంచాయతీలలో శనివారం తహసిల్దార్ నాగరాజు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ యునోస్, ఆధ్వర్యంలో భూమికి సెక్యూరిటీ కోసమే ఈ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సీఎం భూములకు వంద సంవత్సరాలు పూర్తి కావడంతో శాశ్వత భూ హక్కు కోసం, భూ రక్షణ కోసం ఈ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండలం బసినే పల్లి గ్రామ సమీపన పంట పొలాల్లో ఆటో డ్రైవర్ బీ బస్నేపల్లి గ్రామానికి చెందిన బీరే వీరనారప్ప(45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే బస్నేపల్లి గ్రామానికి చెందిన ఏకల బీరే వీరనారప్ప(45)ఆటో ఏర్పాటు చేసుకొని జీవనం సాగించేవాడు. ప్రతిరోజు నాగసముద్రం నుంచి ధర్మవరంకు బస్నేపల్లి గ్రామాలకు ప్యాసింజర్లను చేరవేసేవాడు. రోజు వారీగా శుక్రవారం తను ఆటోతో ప్రయాణికులతో గేటుకు వెళ్లాడు. శుక్రవారం బస్నేపల్లి పొలాల్లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు కు సమాచారం అందింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ మృతుడు స్త్రీలు ధరించే జాకెట్ ధరించుకొని, ముఖానికి కుంకుమ, పసుపు అంటించుకుని విగత జీవి గా పడి ఉండటాన్ని చూసి బోరున విలపించారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు చెన్నేకొత్తపల్లి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు.

ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-కదిరి: పట్టణం లోని స్థానిక సీపీఐ కార్యాలయం లో సీపీఐ ఆధ్వర్యంలో జనవరి 17 నుండి ఫిబ్రవరి 6 వరకు జరిగే సీపీఐ పోరుబాట గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె.ఇసాక్ ,వల్లం రాజేంద్రప్రసాద్, కదిరప్ప మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం ఇస్తున్న 1,80,000ను 5 లక్షలకు పెంచాలన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలో పేరుతో నిర్మిస్తున్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ధరలకు 1,80,000 ఏమాత్రం సరిపోదని, లబ్ధిదారులు అప్పులు చేసుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. పట్టణాలలో ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రతి పేదవాడికి రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. కదిరి పట్టణంలోనీ టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో, జగనన్న ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో రేపటి నుండి ఫిబ్రవరి 22 వరకు సంతకాల సేకరణ చేపడతామన్నారు. ఫిబ్రవరి 6న శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు. ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్రస్థాయి మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి లియకత్ అలీ, సహాయ కార్యదర్శి మనోహర్,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మధునాయక్, ఏఐకెఎస్ రైతుసంఘం తాలూకా అధ్యక్షుడు మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుడాలగొంది రమణ, సీపీఐ డివిజన్ నాయకులు ఇమ్రాన్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు, నాయకులు చంద్ర, శీన నాయకులు పాల్గొన్నారు.

నల్లమాడ: జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ పుట్టపర్తి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అంజి నేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బాధితుల పక్షాన సిపిఐ పోరుబాట కార్యక్రమం మండల కేంద్రము లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1,80,000 ను ఐదు లక్షల వరకు పెంచాలని, జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి ఆ ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే స్వాధీనం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పార్టీ తరపున ఇంటింటా తిరిగి ఇళ్లు మంజూరు కానీ లబ్ధిదారుల వద్దకు వెళ్లి సంతకాల సేకరణ, ఇళ్లు మంజూరై నా లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున ఐదు లక్షల ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కుంచపు చంద్ర, మండల సహాయ కార్యదర్శి వలిపి వెంకటరమణ. మహిళా సమైక్య నాయకురాలు, ఆదిలక్ష్మమ్మ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: జగనన్న ఇంటి నిర్మాణానికి ఇస్తున్న 1,80,000 ను 5 లక్షలకు పెంచాలని, జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణం స్వాధీనం చేయాలని సిపిఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా తనకల్లు మండల కేంద్రంలోని కదిరి నియోజకవర్గం కార్యదర్శి కదిరప్ప, సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం కార్యదర్శి ఇక్బాల్ తదితరులు పోరుబాట పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని శాఖల సమన్వయంతోనే గృహ నిర్మాణాలలో పురోగతి

కలెక్టర్ బసంత్ కుమార్

విశాలాంధ్ర-గోరంట్ల: పేదలందరికీ ఇల్లు గృహ నిర్మాణ కార్యక్రమం అనేది అన్ని శాఖల సమన్వయంతోనే సాధ్యం అని జిల్లా కలెక్టర్ బసంత కుమార్ పేర్కొన్నారు. శనివారం గోరంట్ల మండలంలోని మల్లాపల్లి,300 గృహములు మారెమ్మ గుడి 417 గృహములు లే అవుట్ లో నందలి నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం నందలి గృహ నిర్మాణాలను పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ అధికారి చంద్రమౌళీశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు బృహత్తర పథకం అమలులో తాహసిల్దార్లు, ఎంపిడిఓ లు లేఔట్ ల వారీగా బాధ్యతలు పంచుకుని హౌసింగ్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పనితీరులో నిర్లక్ష్య వైఖరి ఉపేక్షించేది లేదని చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇంజీనీరింగ్ అసిస్టెంట్ లు ఇళ్ళ నిర్మాణాల బిల్లులు అప్లోడ్ చేయకుండా, పేమెంట్ లు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో ఇంటి ఇంటికి త్రాగు నీటి సౌకర్యం, విద్యుత్తు, అంతర్గత రోడ్లు ఏర్పాటు కావాలని అన్నారు.ఉగాది నాటికి సామూహిక గృహ ప్రవేశాలకు సంబంధించిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలి అన్నారు. ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని, కలెక్టరేట్ నుండి రోజు వారీగా సమీక్షిస్తామని స్టేజి వారీగా పురోగతి సాధించాలని అన్నారు. ఎక్కడైతే సిమెంట్, కడ్డీలు, వాకిళ్ళు, లోగో లు తదితర సామాగ్రి సిద్ధంగా ఉన్నవాటిని, లబ్ధిదారులను మోటివెట్ చేసి వాటి జాబితా సిద్ధం చేసి నిర్మాణం చేపట్టాలని ఆర్ ఎల్ ఆర్ సీ స్థాయి నుండి పూర్తి స్థాయికి స్టేజి కన్వర్షన్ రావడానికి ముందస్తుగా అవగాహన చేసుకుని లక్ష్యాలు నిర్ణయించుకుని అధికారులు ఉదయమే లబ్ధిదారులను మోటివెట్ చేసి పురోగతి సాధించేలా చర్యలు ఉండాలని అన్నారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్లను ప్రారంభించాలని, గోడ స్థాయి పై కప్పు స్థాయి నుండి పూర్తి స్థాయి కి తీసుకు రావాలని అన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించారు గోరంట్ల మండలంలో1351 ఇల్లు పూర్తి చేయాలి.435 ఇల్లు పునాది స్థాయిలోనివి.401 ఇల్లు గోడల స్థాయిలోనివి 515 ఇల్లు పైకప్పు స్థాయిలో ఉన్నవి మొత్తము ఇల్లు ఉగాది నాటికిపూర్తి చేయవలసి ఉన్నదని తెలిపారు. లేవుట్లను నందు మౌలిక సదుపాయాల పైన విద్యుత్ సదుపాయాన్ని వారం రోజు లోపల పూర్తిచేయాలని విద్యుత్ ఏఈని ఆదేశించారు. తాహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం నారాయణ, జడ్పిటిసి జై రామ్ నాయక్, ఎంపీపీ ప్రమీల మూర్తి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

26 నుంచి ఫ్లెక్సీలు నిషేధం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు 26వ తేదీ నుంచి ఫ్లెక్సీలు ప్రదర్శన, ముద్రణ పూర్తి నిషేధితమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణంలోని ఫ్లెక్సీ తయారీదారుల వ్యాపారస్తులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 26వ తేదీ లోపల మీ దగ్గర ఉన్న మెటీరియల్స్ కూడా పూర్తిగా తొలగించుకోవాలని, ఇదివరకే కొన్ని నెలల కిందట సర్కులర్ ద్వారా తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి: ప్లాస్టిక్ ఫ్లెక్సీలు బ్యానర్లు 26వ తేదీ నుండి నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలక కమిషనర్ ఆదేశాల మేరకు నగరం, పురపాలక పంచాయతీలలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించారని ఇకపై ఫ్లెక్సీలు బ్యానర్లు తయారు చేయు యాజమాన్య దారులు పూర్తిగా తయారు చేయడాన్ని ఆపివేయాలని ఆయన కోరారు. కాటన్ బట్టతో మాత్రమే తయారుచేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు మాత్రమే ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

కియాకు అవార్డు రావడం చాలా ఆనందకరం

విశాలాంధ్ర-పెనుకొండ: కియా కార్ల పరిశ్రమ ఎదుట శనివారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో నిర్వహించి వారు ఈ విధంగా తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు దూర దృష్టితో రాయలసీమ లోని అత్యంత వెనుక బడిన ప్రాంతం అనంతపురం జిల్లా లోని కియా ప్లాంట్ ను తీసుకొచ్చారు. ప్లాంట్లో ఉత్పత్తి చేసిన కియా కార్స్ వేరియంట్ ద్వారా ' ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ 2023' అవార్డును గెలుచుకున్నందుకు కియా ఇండియాకు చాలా అభినందనలు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, రామాంజనమ్మ, వెంకట రమణ, అంజినేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, కురబవాండ్లపల్లి మాజీ సర్పంచ్ సోమశేకర్, అడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ నరసింహులు, త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, కౌన్సిలర్ గీతా హనుమంతు చిన్న పోతన్న సుబ్రహ్మణ్యం శ్రీనివాసులు, వీరన్న, హేమ సుందర్ రెడ్డి, వాసుదేవరెడ్డి, నారాయణ స్వామి, కొండారెడ్డి, మహేష్, మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

28న రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: 28న రథసప్తమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో కమిటీ సమావే శంలో ఆయన మాట్లాడుతూ వేడుకలలో భక్తులకు ఎటువంటి అసౌ కర్యం లేకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు వారు తెలిపారు. తిరుమల లో జరుగు విధంగా సాంప్రదాయ పద్ధతిలో ఏడు వాహనాలలో పట్టణ పురవీధుల గుండా స్వామి ఊరేగింపు ఉంటుందని తెలిపారు పోరాళ్ల పుల్లయ్య, అజంతా కృష్ణ, బండ్లపల్లి రంగనాథ్, వైస్ చైర్మన్ కుండ చౌడయ్య, సత్రశాల అశ్వత్ నారాయణ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: విద్యారంగ సమస్యలపై పోరాడు తామని రాయలసీమ యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఉమ్మడి అధ్యక్షుడు పిక్కలి మహేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఎన్నో సమ స్యలను ఎదుర్కొంటున్నారని, పరిష్కరించాల్సిన అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం దారుణమన్నారు. క్యాలెండర్లను ధర్మవరం డివిజన్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి రాజకుల్లాయప్ప చేతుల మీదుగా విడుదల చేశారు. సందీప్, అశోక్, నాగార్జున, కిషోర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పదవ వార్డ్ ఇంచార్జ్ కృష్ణాపురం జమీర్ ఆధ్వర్యంలో శనివారం నాడు వారి స్వగృహంలో మదరస-ఏ-కాశీ ఫుల్ ఉలూమ్ ట్రస్ట్ సభ్యులు, మౌలానా షావులు కలసి ముస్లిం క్యాలెండర్లను విడుదల చేశారు. అనంతరం జమీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ క్యాలెండర్ ప్రత్యేకంగా నమాజు సమయపాలన కోసం మహిళలకు, యువకులకు ఎంతో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, మౌలానా సాబులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులు విచారణ

విశాలాంధ్ర-నల్లచేరువు రూరల్: మండల కేంద్రములో ఆశా కార్యకర్త పోస్టు విషయంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఆరోపణలుకు ఉన్నతధికారులు స్పందిస్తూ శనివారం నల్లచేరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉన్నతిధికారులు విచారణ చేప ట్టారు. ఇరువురు ఫిర్యాదులు తీసుకున్నారు.నివేదికను ఉన్నతిది కారులు కు పంపుతామని తెలిపారు. డిఐఓ క్రిష్ణయ్య, డియంఓ చిన్న కుల్లాయప్ప నాయక్, డిప్యూటీ డియఎచ్ఓ ఐనుద్దీన్, డీయం త్రిలోక్ నాథ్, హెల్త్ సూపర్ వైజర్ రమణా పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: అంతర్జాతీయ స్థాయి విజ్ఞాన శాస్త్ర పరీక్షలలో ఐ ఎస్ ఎస్ ఓ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది అభినందించారు. నారాయణ పాఠశాలలో విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కన బరిచారు. విద్యార్థులను అధ్యాపకులు కోఆర్డినేటర్లు అభి నం దించారు. కోఆర్డినేటర్ రెడ్డి హరిత, ఆర్ఐగురు ప్రసాద్, ప్రిన్సి పాల్ ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు విజయ్, కావ్య పల్లవి పాల్గొన్నారు.

దళారులను నమ్మొద్దు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: కానిస్టేబుల్ ఉద్యోగ ప్రక్రియ యావత్తు పారదర్శకంగాజరుగుతుందని జిల్లా ఎస్పీ ఫక్కీరప్ప ఒకప్రకటనలో తెలిపారు. దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మవద్దు. ప్రిలిమినరీ పరీక్షలు, ఈవెంట్స్ , తుది పరీక్షలు అన్నీ కూడా పకడ్బందీగా జరుగుతాయి అక్రమాలకు తా వుండదు. ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికే వారి మాటలకు మో సపో వద్దు, ఉద్యోగాలిప్పిస్తామంటూ ఎవరైనా మాయ మాటల తో ఆశ్ర యిస్తే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర - అగళి : జగన్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని నందరాజనపల్లి, ఇరిగేపల్లి, గొల్ల హట్టి గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరంలో లబ్దిదారులకు అందించిన సంక్షేమ పథకాలకు సంబందించిన పత్రాలు అందజేశారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను ఈసందర్భంగా అయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహేంద్ర, నాయకులు చంద్రప్ప, మండల కోఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్ రాజ్, మండల ఇంచార్జ్ శివన్న, స్థానిక వైకాపా నాయకులు, సోషల్ మీడియా మండలం కన్వీనర్ లింగరాజు, నాగరాజు, గోవిందప్ప, జయకుమార్ , ఉప సర్పంచ్ మంజునాథ్, సర్పంచు లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, మంజుల నటరాజు, నాగేంద్ర, ఎంపీటీసీ సభ్యులు జయమ్మ, సురేష్, మంజుల, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: మండల పరిధిలోని పాతబత్తలపల్లి, నల్లగొండ, యనుములవారి పల్లె లో శనివారం "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు పలు శాఖ అధికారులు పాల్గొన్నారు. ఇంటింటా సందర్శించి వారి సమస్యలను తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే ప్రభుత్వ అధికారుల ద్వారా పరిష్కరిస్తున్న తెలిపారు.

హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని బేవనహళ్లి గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ మహమ్మద్ పాల్గొన్నారు. మూడు సంవత్సరాలలో ప్రజలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, బేవనహళ్లి సర్పంచ్ ఆనంద్, వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, జడ్పిటిసి నాగభూషణ, మల్లేష్, గోలాపురం సర్పంచ్ దేవరాజ్, మలుగూరు ఎంపీటీసీ ఏకాసప్ప, సీనియర్ నాయకులు కొటిపి బసిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆనంద్ రెడ్డి, సంతేబిదనూర్ రాము, కరికెర మూర్తి, చాంద్ బాషా, బసప్ప, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 22, జనవరి 2023

మంత్రి భర్త భూకబ్జాలపై వివరణ ఇవ్వాలి

ప్రతిపక్షాలపై ప్రతి ఆరోపణలు సరికాదు
సీపీఐ జిల్లాకార్యదర్శి జాఫర్

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: స్త్రీ శిషు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీచరణ్ తన భర్త పేరు మీదుగా అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రైతుల భూములు,160 ఎకరాలు ప్రభుత్వ భూములు కారు చౌకగా తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు కథనాలు వస్తున్నాయి.అందుకు వివరణ ఇవ్వాలి, లేదంటే సంజాయిషీ ఇచ్చు కోవాలి,కాకుండా ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.భూ దందాలకు సంబందించిన అంశంపైన సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలన్నారు. వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం జీవో 1తీసుకు రావడం అప్రజాస్వామికం, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జీవో 1ఉపసంహంబరించాలని ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కె. రామకృష్ణ హైకోర్టు లో పిల్ వేయడం జరిగిందన్నారు. హైకోర్టు ఈనెల 23 వరకు సస్పెండ్ చేయడం,20 తేది కౌంటర్ ఫైల్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింఫేన్నారు.ఈఅంశం పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు కు వెళ్లడం, చీఫ్ జస్టిస్ తిరిగి హైకోర్టు కు పంపడం జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టుఅన్నారు, వెంటనే జీవో 1వెనక్కు తీసుకోవాలి, జగనన్న ఇళ్ళు, టిడ్కో గృహాలను లబ్దిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించలని డిమెండ్ చేశారు, ఉచితంగా ఇసుక, సిమెంట్,5 లక్షలు రూపాయలు ప్రతి ఇంటికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30 రౌండ్ టేబుల్ సమావేశాలు మండల, నియోజకవర్గం కేంద్రాలలో, ఫిబ్రవరి 6 తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాలనందు ధర్నాలు, ఫిబ్రవరి 22 జరుగు విజయవాడ మహాధర్నాను జయప్రదం చేయాలని పార్టీనాయకులకుప్రజాసంఘాలకు పిలుపు నిచ్చారు. విశాఖ ఉక్కు ప్రైవేటికరణ ఆపాలి, ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఈనెల 23,24,25, తేదీలలో కళ్యాణదుర్గం, గుంతకల్, ఆర్. డి. ఓ. కార్యాలయం నందు దీక్షలు, అనంతపురము నగరంలో నిరసన కార్యక్రమాలు చేయాలని సీపీఐ జిల్లాకార్యదర్శి సి.జాఫర్ పిలుపు నివ్వడం జరిగింది.

ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: పోలీసు కానిస్టేబుల్ పోస్టుల ప్రిలిమినరీ పరీక్షకు సమయపాలనను కచ్చితంగా పాటించాలని పోలీసు నియామక మండలి నిర్ణయించిందని జిల్లాఎస్పీపక్కిరప్ప పేర్కొన్నారు. నిర్ణీత సమయానికి కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు మొత్తం 5.03 లక్షలమంది దరఖాస్తు చేశారు. ఈ పోస్టుల భర్తీకి ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 997 కేంద్రాల్లో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ పరీక్షకు పోలీసు నియామక మండలి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఉదయం 9 గంటల నుంచి పరీక్షకేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం 10 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షకేంద్రంలోకి అనుమతించరు. మొబైల్ ఫోన్.సెల్యూలార్ ఫోన్, ట్యాబ్.ల్యాప్‌టాప్, పెన్‌డ్రైవ్, బ్లూటూత్ పరికరాలు.రికార్డింగ్ పరికరాలు, కాలిక్యులేటర్, లాగ్ టేబుళ్లు, వాలెట్, పర్సు, నోట్స్, చార్టులు, పేపర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షకేంద్రంలోకి అనుమతించరు. అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు కార్డు, రేషన్ కార్డు వంటి ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలి, హాల్‌టికెట్, బ్లూ.బ్లాక్ బాల్‌పాయింట్ పెన్ తీసుకురావాలి.

సచివాలయాల కన్వీనర్లు ఎన్నిక

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో సచివాలయం కన్వీనర్ జింకల రామాంజనేయులు, గుంతకల్లు సచివాలయ మండల కన్వీనర్ గా గోవింద నాయక్ ఎన్నికైనట్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తెలిపారు .శనివారం సచివాలయం కన్వీనర్‌గా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి కలిసి పూలమాలవేసి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పామిడి పట్టణ సచివాలయం కన్వీనర్ గా బి బి ఎస్ ఆసిఫ్, పామిడి మండలం సచివాలయ కన్వీనర్ గా ఎద్దులపల్లి కుమార్ రెడ్డి ,గుత్తి పట్టణ సచివాలయం కన్వీనర్ గా రంగస్వామి, గుత్తి మండల సచివాలయం కన్వీనర్ గా సుభాష్ రెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు. పామిడి ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి , పామిడి మండల కన్వీనర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టౌన్ బ్యాంక్ డైరెక్టర్లకు 21 నామినేషన్లు

విశాలాంధ్ర-ఉరవకొండ: కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలక వర్గానికి త్వరలో జరగనున్న ఎన్నికలకు శనివారం నామినేషన్ స్వీకరించారు. 11 మంది డైరెక్టర్ స్థానానికి పాలకవర్గం ఎంపిక కావాల్సి ఉంది, నామి నేషన్లు స్వీకరించినందుకు ఒక్కరోజే గడువు ఉండడంతో 11 మంది నామి నేషన్లను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి బాలగంగాధర్ తెలిపారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-కనేకల్లు: మండలంలోని చాపిలి కాలనీలో నివాసముంటున్న మహిళ శనివారం ఆత్మహత్య చేసుకుంది. ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాల మేరకు కనేకల్ పట్టణం లోని చాపిలీ కాలినీకి చెందిన ఎం. దాదా పీర్ భార్య ఎం. ఫరీద(26) తరచుగా కడుపునొప్పితో బాధప దుతూ ఉండేదన్నారు. గత పది రోజులుగా ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా ఉంటూ జీవితంపై విరక్తి చెంది శనివారం మధ్యాహ్నం ఇంటి పైకప్పుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలికి భర్త దాదా పీర్, కుమార్తె అల్ఫీ(5), కుమారుడు మమ్మద్(2) ఉన్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలపరిధిలోని గొడిసిలపల్లి గ్రామ సర్పంచ్

రాళ్ళ రామలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలో కురుబ కాలనీలో సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాళ్ళ రామలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. మరియు గడిచిన నాలుగు సంవత్సరాలలో 84 లక్షల వ్యయంతో కూడ్లురు మరియు గోడిసిలపల్లి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ కురుబ శివగంగమ్మ, ఉప సర్పంచ్ బోయ నారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అనిత బసవరాజు, జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు. పి. రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బండి వెంకట రెడ్డి, ఇంజనీర్ అసిస్టెంట్ పవన్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్లు బోయ వన్నూరస్వామి, బండి భీమరెడ్డి, కురుబ నాగప్ప, జి. కృష్ణారెడ్డి, సుధాకరా, కురుబ రమేష్, పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల వలసలు నివారించాలి ఉద్దేశంతో ప్రతి గ్రామ పంచాయతీలో కూడా ఉపాధి పనులు విస్తృతంగా చేపట్టాలని ఇంచార్జ్ ఎంపీడీవో గంగావతి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మా కొడుకు గ్రామ పంచాయతీలో ఉపాధి పనులను పరిశీలించారు. మస్టర్ వెరిఫికేషన్ కూలీల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని ఆమె తెలియజేశారు. ఉపాధి పనులను అవగాహన కల్పించి ఎక్కువ మంది కూలీలు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏ పి ఓ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్ పీరా ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉద్దేహాళ్‌లో 'ఫ్యామిలీ ఫిజిషియన్'

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ఫ్యామిలీ ఫిజీషియన్ ను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి మల్లేశ్వరి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో వైద్యాధికారి మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీసియన్ కార్యక్రమం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు బిపి, సుగర్, గుండే జబ్బులు ,పక్షవాతం ,వ్యాధి గ్రస్తులకు రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడం జరిగింది. హై రిష్కు గర్భవతులకు గుర్తించి, వారికి సుఖ ప్రసవాలు జరిగేలా ఆసుపత్రులకు పంపడం జరిగింది. ఎం ఎల్ హెచ్ పి నాగమణి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఏఎన్ఎం జనాభి, ఆశ వర్కర్లు ఈరమ్మ, లక్ష్మి, హరిత లక్ష్మి పాల్గొన్నారు.

మున్సిపల్ పార్కు లో మోడల్ పరీక్ష

విశాలాంధ్ర అనంతపురం అర్బన్: జిల్లా కేంద్రంలోని రెండవ రోడ్డు మున్సిపల్ పార్కు లో ఎఐవైఎఫ్ నాయకులు నిరుద్యోగ యువతకు కానిస్టేబుల్ మోడల్ పరీక్ష శనివారం నిర్వహించారు. సుమారు 70 మంది యువత మోడల్ పరీక్ష వ్రాశారని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కుమార్, సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన అనేకమంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లకు వెళ్ళలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కోచింగ్ తీసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుద్యోగులు స్టడీ పార్కులో చదువుకుంటున్నారని విచారం వ్యక్తంచేశారు.ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న నిరుద్యోగ యువతకు మోడల్ పరీక్ష ఉపయోగపడుతోందని అనేక మంది నిరుద్యోగులు తమ హర్షం తెలియ జేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, నాయకులు లిఖిల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ హయాంలో పేదోడి సొంతింటి కల హుళక్కేనా

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: సీఎం జగన్ హయాంలో పేదోడి సొంతింటి కల నవ్వులాటగా తయారైందని వెంటనే నిర్మించి లబ్దిదారులకు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య డిమాండ్ చేశారు. ఆపార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని 2 వ డివిజన్ కల్పనా జోషి కాలనీ బాడుగ ఇళ్ళలో నివాసముంటున్న లబ్దిదారుల ఇళ్ళను సీపీఐ నాయకులు సందర్శించారు.ఇంటికి తిరుగుతూ లబ్దిదారులతో అర్జీలు సేకరించారు.ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ పేద ప్రజలను మభ్యపెట్టెందుకు ఆర్భాటంగా కొండలు గుట్టల మధ్య పట్టాలిచ్చిందేగాని ఇళ్ళ నిర్మాణాల్లో ఘోరంగా విఫలమయ్యిందని వైసీపీ ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. ఇళ్ళ నిర్మాణానికీ కావలసిన ఇసుక, సిమెంటు, ఇనుము, కంకర, ఇటుకలు తదితర నిత్యావసర వస్తువుల ధరలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ప్రజల కష్టాలను గుర్తించాలని సూచించారు.జగనన్న కాలనీల్లో నీటి వసతి, రోడ్లు, విద్యుత్ సదుపాయాలు ముందస్తుగా కల్పించకుండా కాలనీల్లో ఇల్లు ఎలా నిర్మించుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ప్రతి లబ్దిదారునికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు జయలక్ష్మి, కల్పనా జోషి కాలనీ శాఖ కార్యదర్శి ప్రసాద్ గౌడ్,సహాయ కార్యదర్శులు రమణ, రేష్మ బి, నాయకులు జయమ్మ,ఆనంద్, రాజు, లింగమయ్య, రఫీ, రంగడు, వెంకట పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న 1,80,000 వేలును 5 లక్షలకు పెంచాలని లబ్ది దారులకు ఇసుక, సిమెంట్ ఉచితంగా ఇవ్వాలని, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. నియోజకవర్గ కార్యదర్శి గోపాల్,పట్టణ కార్యదర్శి ఓంకార్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ నాయకులు కలిసి బళ్లారి రోడ్డులోని గుబనపల్లి జగనన్న కాలనీలో సిపిఐ పోరు బాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడే ఉన్న విజయవాడ సూపరెంటెంట్ ఇంజనీర్ నాగభూషణ, హౌసింగ్ డిఇ శైలజ, ఏఈ రామ్మోహన్ తో కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న జగనన్న ఇల్లు నాణ్యత పై చర్చించారు. లబ్దిదారులతో సమావేశమై జగనన్న ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షలు ఇవ్వాలని సంతకాలతో కూడిన అర్జీలు స్వీకరించారు. జిల్లా రైతు సంఘం నాయకులు మనోహర్, రాము, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్, ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి హనుమంతు,ధను,సల్లవుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్: జగనన్న ఇళ్ళ నిర్మాణానికి ఒక లక్ష ఎనభై వేల రూపాయలు చాలదని 5 లక్షలు ఇవ్వాల్సిందేనని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం ఆపార్టీ నగర నాయకులు 40,9,24,2 వ డివిజన్ల పరిధిలో జగనన్న ఇళ్ళ లబ్దిదారులను కలసి అర్జీలను సేకరించారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ జగనన్న ఇళ్ళ నిర్మాణానికి లక్షా ఎనభై వేలు చాలదని 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగనన్న ఇళ్ళకు అర్బన్ పరిధిలో 22 వేల మంది పైచిలుకు లబ్దిదారులకు నివేశస్థలాలు కేటాయించి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు కనీసం 5 వందల ఇళ్ళు కూడా నిర్మించలేక పోయారని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంతోష్ కుమార్, నగర కార్యవర్గ సభ్యులు,చాంద్ బాష, జయలక్ష్మి,సుందర్ రాజు, రమేష్, నాగప్ప,మున్నా, మోహన్,మాధవ, కమ్మక్క నాగమునెమ్మ పాల్గొన్నారు.

ఉరవకొండ: జగనన్న కాలనీలో లబ్దిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. శనివారం వజ్రకరూరు మండలం తట్రకల్లు గ్రామంలో పార్టీ మండల కార్యదర్శి సుల్తాన్ ఆధ్వర్యంలో కాలనీలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న 1,80, రూ . లక్షల రూపాయలు సరిపోవడం లేదని, దీనిని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ధరల పెరుగుదల ప్రభావంతో లబ్ధిదారులు అప్పులపాలవుతున్నారన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. మండల సిపిఐ నాయకులు శర్మాస్, రామాంజనేయులు ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు: జగనన్న కాలనీ లబ్ధిదారులకు రూ.లక్షలు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర డిమాండ్ చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో సిపిఐ బృందం జగనన్న ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో సంతకాల సేకరించారు. మండల సహాయ కార్యదర్శి మీనుగ చలపతి , మౌలాలి, నబి రసూల్ ,బ్రహ్మయ్య , సన్నీ అబ్దుల్లా ,మల్లికార్జున, జయరాం ,సోమశేఖర్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపండి

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: కాశీపురం గ్రామము ఎన్.గుండ్లపల్లి గ్రామాల రైతులతో కలిసి ఏపీ రైతు సంఘం నాయకులు వేప్పరాల గ్రామ పరిధిలో ఉన్నటువంటి భూములను పరిశీలించడం జరిగింది. ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున మాట్లాడుతూ రైతులతో బలవంతపు భూసేకరణ తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు, కాశీపురం, ఎన్. గుండ్లపల్లి రైతులతో కలిసి వేప్పరాల గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి రైతుల భూములను పరిశీలించడం జరిగిందనీ, ఎంఎస్ఎంఈ పరిశ్రమల వాడకి 130 ఎకరాల 57 మంది రైతులకు సంబంధించినటువంటి భూమినీ సేకరించడంలో రైతులపై కక్ష సాధింపు చర్యలకి రెవిన్యూ అధికారులు పాల్పడుతూ రైతులు సంతకాలు చెయ్యమని చెప్పిన మళ్లీ మళ్లీ అధికారులను ఇంటి దగ్గరికి పంపించడం తీవ్ర ఒత్తిడికి తీసుకురావడం బాధాకరమన్నారు. సీపీఐ తాలూకా ప్రధాన కార్యదర్శి నాగార్జున, రైతు సంఘం జిల్లా నాయకులు మనోహర్, రాము, ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూకా కార్యదర్శి కోట్రేష్, జిల్లా నాయకులు ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ రాయదుర్గం తాలూకా అధ్యక్షులు అంజి, కాశీ పురం, ఎన్ గుండ్లపల్లి గ్రామాల రైతులు లక్ష్మిరెడ్డి, గురుషాంతమ్మ , కరెన్నా, వెంకటేషులు, ఇశ్వరప్ప, రాజు, దేవేంద్రప్ప వనజాక్షి పెద్ద ఇరన్న శాంతమ్మ, తమ్మన్న, లక్ష్మణ, వన్నూరుప్ప, జలంధర్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నోటీసులు వెనక్కు తీసుకోవాల్సిందే

విశాలాంధ్ర అనంతపురం అర్బన్: పంట రుణాలపై రైతులకిచ్చిన వేలం నోటీసులను బేషరతుగా వెనక్కు తీసుకోవాలని సీపీఐ అనుబంధం ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున డిమాండ్ చేశారు.ఈ మేరకు రైతు సంఘం నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని లీడ్ బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ.సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ దశాబ్దాల తరబడి కరువు జిల్లాలో రైతులు అనేక కష్ట నష్టాలకు గురై దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది చాలదన్నట్టుగా గోరుచుట్టు మీద రోకలిపోటులా ఇటీవల తుఫాన్లు,అకాలవర్షాలకు పంటలు నాశనమై అప్పుల పాలయ్యారని విచారం వ్యక్తంచేశారు.ఇంత జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సహాయ పడటం లేదని విమర్శించారు.జిల్లాలో ఎన్ని ఓడిదుడుకులు వచ్చినా వ్యవసాయాన్ని వదలకుండా అన్నదాతలు సాగుచేస్తున్నారని గుర్తు చేశారు. ఏపి రైతు సంఘం జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ వన్నారెడ్డి,నాయకులు మనోహర్,రాము, మధుయాదవ్, నేసే మధు,మారుతి, ఎర్రపోతన్న,చాపల రామాంజి,సాయినాథ్ రెడ్డి,నిమ్మకాయల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర- బొమ్మనహాళ్: అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని రాయదుర్గం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ మూడేళ్లలో జరిగిన లబ్ధిని వివరిస్తూ లబ్ధి పత్రాలను అందజేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సభ్యులు సిఫార్సు ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందేవని, వైసీపీ ప్రభుత్వంలో అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎంపీపీ పద్మచంద్రశేఖర్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వైకాపా నాయకులు పరమేశ్వర, జయరామ్ రెడ్డి, దేవగిరి ఆనంద్, గోవిందవాడ వన్నూరు స్వామి, సింగేపల్లి కృష్ణ, దేవన్న, సర్పంచు ముక్కన్న, డీలర్ ఉన్నోడు స్వామి, జగదీశ్వర్ రెడ్డి, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ వై. శివరామరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఉరవకొండ నియోజకవర్గం తాగునీటి సరఫరా అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని, ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు పంపడంతో ఆయన వెంటనే స్పందించి నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందని, నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులతోపాటు, ఎస్ఎస్ ట్యాంకుల నిర్మాణం తదితర అనేక తాగునీటి పనుల కోసం రూ,3648.70 లక్షల విలువ గల పనులు చేపడానికి అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. జీవో నెంబర్ 918లో ఉరవకొండ నియోజకవర్గం లో రూ.65.94 కోట్ల రూపాయలతో దాదాపు 135 పనులకు ఆమోదం తెలిపినట్లు ఆయన తెలిపారు. ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు తాగునీటి పైపుల నిర్మాణానికి రూ.16.34 కోట్ల రూపాయలు అవసరం ఉందని, ఈ పనులు చేపట్టితే ఉరవకొండ పట్టణంలో నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ అంజుమన్ సథ్రీన్, జేఈలు ఫాతిమా హర్షవర్ధన్, దాక్షాయని, వహీదా, ధనుంజయ రేణుమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజనేయులు, జరుట్ల రామాపురం సర్పంచ్ తిరుపాల్ యాదవ్, ఆమిద్యాల ఎంపీటీసీ సభ్యులు వెంకటేశులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై కుంగిన నేల

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలోని ప్రధాన రహదారిపై శనివారం ఉదయం బొడ్డు రాయి దగ్గర భూమిపాతర పడినది. దానిని గ్రామ సర్పంచ్ యస్,బ్యులారాని, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, రైతులకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా ట్రాక్టర్ ద్వారా మట్టిని వేయించి దానికి మరమ్మత్తులు చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. సామాజిక కార్యకర్త ఆనంద్ రాజు. రాజశేఖర్ ఆధ్వర్యంలో పూర్తి చేయించారు.

సిబ్బంది, వలంటీర్లు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉరవకొండ డివిజన్ ఏడిఏ పద్మాజ, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఏవో పెన్నయ్య, ఏఈఓ రాఘవేంద్ర, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆర్బీకే సిబ్బంది ఆర్బీకేకు అటాచ్మెంట్ చేసిన వాలంటీర్లుతో సమావేశం నిర్వహించారు. ఏవో పెన్నయ్య మాట్లాడుతూ అగ్రికల్చర్ అసిస్టెంట్ తో పాటు వాలంటీర్లు కూడా ఉండాలని, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు సమావేశం లో జాయింట్ కలెక్టర్ వాలంటీర్లు రైతు భరోసా కేంద్రం సంబంధించిన పనులను మాత్రమే చేయాలని తెలిపారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో సహాయ సంచాలకులు నారాయణ నాయక్, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించాలన్నారు. కంది పంటకు ప్రభుత్వం రూ.6600/- మద్దతు ధర ప్రకటించిందని, కంది పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

చివరి మజిలీకి చేర్చిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

విశాలాంధ్ర-యాడికి: మండల పరిదిలోని ఓబులాపురం గ్రామంలో నివాసం ఉంటున్న రామలక్ష్మమ్మ ఈరోజు అనారోగ్యంతో మృతి చెంద గా మృతురాలికి ఇద్దరు కూతుర్లు మాత్రమే ఉండగా మోయడానికి నలుగురు మనుషులు అవసరమవడంతో అదే గ్రామానికి చెందిన ఎయిర్టెల్ ఆదిశేషా రెడ్డి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి విషయం తెలియ చెప్పడం జరిగింది. వెంటనే ఓబులాపురం కి వెళ్లి మృతురాలి అంత్యక్రియలు వారి సంప్రదాయ పద్ధతిలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు. సెక్రెటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చింతా నరసింహ, చందగాని ధృవ నారాయణ, పల్లా ఆంజనేయులు, బడిగించల వేణు, మెటికల చెన్నయ్య, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కాంతమ్మ పాల్గొన్నారు.

బంగారు గొలుసు దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర-తాడిపత్రి: బంగారు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితు లను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ పక్కీరప్ప పేర్కొన్నారు. శనివారము విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితులు విలాసాలకు అలవాటు పడి దాదాపు 15 సంవత్సరాల నుండి ఇదే వృత్తిలో ఉంటూ జిల్లాలో పలు స్టేషన్లలో వీరిపై కేసులు ఉన్నాయన్నారు. నిందితులు కంబదూరు మండలం పి. వెంకటాంపల్లి, తాండ గ్రామాలకు చెందిన ఏనుగుల మారుతి ప్రసాద్ వయస్సు 20 సంవత్సరాలు తండ్రి ఏనుముల రామాంజనేయులు, ఎం. రామ్లా నాయక్ వయసు 33 సంవత్స రాలు తండ్రి గంగప్పలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ దాదాపు 6 లక్షల విలువచేసే 11.2 తులాల బంగారం స్వాధీన పరచుకుని రిమాండ్కు పంపడమైనది అన్నారు. ఈ సమావేశంలో టౌన్ సీఐ ఆనంద రావు, రూరల్ సీఐ చిన్న పెద్దయ్య ఎస్సైలు ధరణి బాబు, గౌస్ మోదిన్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ముందస్తు అరెస్ట్

విశాలాంధ్ర-గుంతకల్లు : మంత్రి ఉషశ్రీ చరణ్ అక్రమాలను ప్రశ్నించినందుకు కంబదూరు మండలం నూతిమడుగు పొలాల్లోకి వెళ్తున్నారని ముందస్తు సమాచారంతో శనివారం టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ నివాసంలో ఆయన్ను ముందస్తుగా గుంతకల్లు పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు వాల్మీకి కేశప్ప,ఎస్సీ సెల్ నియోజవర్గం అధ్యక్షులు చికెన్ జగన్ లను అరెస్ట్ చేశారు.

పప్పు శనగ పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు శనివారం పప్పు శనగ పంటకొత ప్రయోగాలు కరకముక్కల గ్రామంలో రైతు కెని రంగస్వామి పప్పుశనగ పంటలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. సర్వే నంబరు 290విస్తీర్ణంలో 4.70 ఎకరాలు నందు 5లి5 ప్లాటు నందు 2.0 50 కేజీ దిగుబడి వచ్చినది. మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య, ఏఈఓ రాఘవేంద్ర, ఎంపీఈఓ సురేఖ, ఇన్సూ రెన్స్ ప్రతినిధులు ఓబులేసు, శ్రీనివాసులు, సర్పంచ్ రామాంజ నేయులు, రాము రెడ్డి, తిమ్మారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

భూములు రీసర్వే చేయాలి

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామ కంతంలోని భూములను త్వరితగతిన రీసర్వే చేయాలని ఈఓఆర్డీ మాధవి సూచించారు. మండలంలోని బొమ్మేపర్తి గ్రామాన్ని శనివారం ఆమె సందర్శించారు. సర్వేలో గ్రామ పంచాయతీ లో గ్రామ కంతము వైశాల్యం, సరిహద్దులను, గ్రామ కంతంలోని అన్ని ఇళ్లను త్వరగా రీసర్వే చేయాలని పంచాయతీ కార్యదర్శి రామచంద్రారెడ్డిని ఆదేశించారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శి రామచంద్రారెడ్డి, నవీన్ కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ చంద్ర మోహన్ రెడ్డి, సర్వేయర్ భార్గవ్ పాల్గొన్నారు.